జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :228 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 03 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




## భూములిచ్చినరైతుల త్యాగాలు మరువలేనివి

లాఠీదెబ్బలు..కేసులను ఎదుర్కొని నిలిచారు

మారిచ్చింది భూమి కాదు...రాష్ట్రానికి భవిష్యత్

వారి కష్టనష్టాలను గుర్తు పెట్టుకుని అమరావతి నిర్మాణం

గుండెల్లో బాధ పెట్టుకుని వచ్చిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్




## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

వంద పాకిస్తాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు

అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం



# చిరకాల స్వప్నం అమరావతి
# సాకారం కాబోతోంది



స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి

60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు

ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు

అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది

చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

2వ



## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది

అధికారం చేపట్టాక..అంధకారం నుంచి పట్టాలెక్కిస్తున్నాం

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

రైతుల త్యాగాలు..వారి ఉద్యమాలు చారిత్రాత్మకం

మోడీ డైనమిక్ లీడర్‌షిప్‌తో ఐదోస్థానానికి దేశ ఆర్థిక వ్యవస్థ

అమరావతి పునర్నిర్మాణ సభలో సిఎం చంద్రబాబు

2వ




## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరులు కృతజ్ఞతలు

గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం.. రాహుల్ గాంధీ కృషి ఫలితమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## అప్పుడే 'జగన్'ను 'మోడీ' కట్టడి చేసి ఉంటే...!?

ఆంధ్రుల కలల రాజధాని 'అమరావతికి నేడు ప్రధాని 'మోడీ' మరోసారి శంఖుస్థాపన చేయబోతున్నారు. నేడు అట్టహాసంగా ఆయన చేతుల మీదుగా దాదాపు రూ.57,962కోట్లు విలువైన పనులను చేపట్టబోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'మోడీ' పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసింది. ఆయన అపూర్వస్వాగతం పలకబోతోంది. భారీ జనసమీకరణతో ఆయనను ఖుషీ చేయబోతోంది. ఆయన రాకతో అమరావతి బ్రేక్‌లు లేకుండా ముందుకు పోతుందని, భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయాలని ముఖ్యమంత్రి 'చంద్రబాబు' భావిస్తున్నారు. కాగా 'మోడీ' రెండోసారి రాజధాని పనులకు శంఖుస్థాపన చేయడంపై కొన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నా..మరికొన్ని వర్గాలు మాత్రం మళ్లీ ఎందుకీ..శంఖుస్థాపనలు అంటూ పెదవి విరుస్తున్నారు. దాదాపు పదేళ్లనాడు ఆయన రాజధాని కోసం మట్టీ,నీళ్లు తెచ్చారని అప్పట్లో ఆయనెంతో సహకరిస్తారని ఆంధ్రాప్రజలు ఆయనపై భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే అవేవీ జరగకపోవడంతో..వారు తీవ్ర నిరాశ, నిస్పృహకు గురయ్యారు. అప్పట్లోనే ఆయన రాజధాని కోసం సహకరించి ఉన్నా... 'జగన్' రాజధానిని విధ్వంసం చేస్తున్నప్పుడు ఆపినా..ఇప్పుడు రాజధాని పరిస్థితి వేరేలా ఉండేదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. విధ్వంసం చేస్తున్నప్పుడు ఆపి ఉంటే..ఇప్పుడు రెండోసారి శంఖుస్థాపనల



అవసరమే ఉండేది కాదని, ఏదో సినిమాలో చెప్పినట్లు.. 'చెల్లిపెళ్లి..జరగాలి మళ్లీ..మళ్లీ..అన్నట్లు' ఉందని వారు ఎద్దేవా చేస్తున్నారు. చిత్తశుద్ధి లేకపోవడంతోనే..రాజధానికి ఈ గతి పట్టిందని, ఇన్నాళ్లు ఆలస్యమైందని వారు విమర్శిస్తున్నారు. 2019 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన 'జగన్' మూడు రాజధానులు అన్నప్పుడే ఆయనను వారించి ఉన్నా..రాజధానిని నాశనం చేస్తున్నప్పుడు ఆపి ఉన్నా.. 'మోడీ'పై ఆంధ్రాప్రజల్లో అంతులేని అభిమానం ఉండేదని, కానీ..ఆయన మౌనమునిలా, నిర్లిప్తతో వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. కనీసం తన చేతుల మీదుగా ప్రారంభించిన 'అమరావతి' నాశనం అవుతున్నా..ఆయన అడ్డుకోలేదని, ఆయన అనుకుంటే.. 'జగన్‌ను ఆపడం..అరక్షణంలో జరిగేదనే భావన వారిలో ఉంది. 'జగన్'పై ఉన్న కేసుల దృష్ట్యా అయినా..లేక ఆయనకు అప్పుడు ఉన్న ఆర్థిక అవసరాల రీత్యా అయినా.. 'జగన్' వెంటనే దిగివచ్చేవారని, కానీ.. 'బిజెపి' పెద్దలు కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. అయితే..ఈ విమర్శలు ఎలా ఉన్నా..

ఇప్పటికైనా..మళ్లీ రాజధాని పనులు మొదలవుతున్నందుకు కొంత మంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జరిగిందేదో..జరిగిపోయింది.. ఇకనైనా.. అడ్డంకులు లేకుండా రాజధాని పనులు పరుగులు తీయాలని భావనలో కొందరు ఉన్నారు. పదేళ్లపాటు..ఆలస్యమైనా..ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రాజధాని విషయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటుందని, అమరావతే ఆంధ్రా రాజధాని గా చట్టబద్ధత ఇస్తుందని, దాని వల్ల ఇక అడ్డంకులు లేకుండా రాజధాని నిర్మాణం జరిగిపోతుందని వారు ఆశిస్తున్నారు. మొత్తం మీద.. 'మోడీ' మళ్లీ అమరావతి పనులు మొదలు పెట్టడంపై కొందరు విమర్శలు చేస్తున్నా..మరి కొందరు మాత్రం స్వాగతిస్తున్నారు. అయితే.. 'జగన్' వ్యవహారంలో 'మోడీ' బృందం చేసింది తప్పేనని మెజార్టీ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### నేటినుంచి 21వరకు దరఖాస్తులు

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు.




## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం




డీప్ వాటర్ సీపోర్టును ప్రారంభించిన ప్రధాని

మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్

థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు

## దారెత్తిస్తున్న ఎండలు




### బయటకు రావడానికే జంకు

జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ఉదయం

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

హైదరాబాద్:కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం
గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు-ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

అమరావతి: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం
మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది.



ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం.

గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జులు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది.
దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.


# దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్: తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

అమరావతి: అమరావతి రాజధాని పునఃప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పునఃప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోదీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని



పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు- చూసినా అగాధమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు- సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు.
మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# తారెత్తిస్తున్న ఎండలు బయటకు రావడానికే జంకు

నిజామాబాద్: జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.
దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం
నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

తిరువనంతపురం: కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన
సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది.
తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రొజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.

# భూములిచ్చినరైతలు త్యాగాలు మరువలేనివి


అమరావతి: రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉన్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.
కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు
నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం.

# దేశవ్యాప్తంగా కులగణన

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




కొన్ని రాష్ట్రాలు రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి అవి అసమగ్రంఇలాంటి వాటితో సమాజంలో సందేహాలుఈ నేపథ్యంలోనే కులగణనకు నిర్ణయం.
దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ఇందుకు కారణంకులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకంమేం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం.
కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్
సెప్టెంబరు నుంచి జన, కులగణన ప్రారంభం దేశవ్యాప్తంగా కులగణనకు విపక్షాలు డిమాండ్ చేస్తున్న తరుణంలో మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమా వేశంలో. జనాభా లెక్కలతో పాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన జరిపిన కాంగ్రెస్ ను రాజకీయంగా తిప్పికొట్టేందుకు మోదీ ఆధ్వర్యంలోని క్యాబినెట్ కమిటీ సీసీపీఏ తీసుకున్న ఈ నిర్ణయం మాస్టర్ స్ట్రోక్, అని రాజకీయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి. బీజేపీ మాత్రం దశాబ్దాలుగా కాంగ్రెస్ ఈ అంశాన్ని విస్మరించిందని విమర్శించగా, కాంగ్రెస్ అగ్రనేతలు తమ డిమాండ్ నెర వేరిందని వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ ఏకంగా మోదీ సర్కారు ఆకస్మిక నిర్ణయం, అని పేర్కొంటూ.. కులగణనను స్వాగతించారు. వామపక్షాలు మాత్రం ఇప్పటికే ఆలస్యం జరిగిందని ఆరోపించాయి. బీజేపీ మిత్రపక్షాలు మోదీ సర్కారు నిర్ణయాన్ని స్వాగతించాయి. దేశంలో సమ్మిళిత వృద్ధి వేగం పుంజు కుంటుందని అభిప్రాయపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి.. రెండేళ్లలో ముగించనున్నట్లు తెలిసింది. బుధవారం నాటి క్యాబినెట్ భేటీ తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలను వెల్లడిస్తూ కాంగ్రెస్‌పై మండిపడ్డారు.
తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు నిర్వహించిన కుల సర్వేలు పారదర్శకంగా జరగలేదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఆ గణనను పూర్తిచేశారని ఆరోపించారు. తాము జాతీయ స్థాయిలో నిర్వహించబోయే జనాభా లెక్కలతోపాటే కులగణనను పూర్తిచేస్తామని చెప్పారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకం,
స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే ఎ సఈసీసీ,-2011ను నిర్వహించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయ న ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అశ్విని వైష్ణవ్ అన్నారు. భారత రాజ్యాంగంలోని 246వ అధికరణ కింద. ఏడో షెడ్యూల్‌లో 69వ జాబితాలో జనాభా లెక్కల ప్రస్తావన ఉంది. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని రాజ్యాంగం స్పష్టం చేస్తోం ది. కొన్ని రాష్ట్రాలు కులాలపై సర్వేలు చేశాయి. కానీ, ఒకట్రెండు రాష్ట్రాలే సమగ్రంగా సర్వేలను నిర్వహించాయి. మిగతా రాష్ట్రాలు నిర్వహించిన సర్వేల్లో పారదర్శకత లేదు. కేవలం రాజకీయ దృక్కోణంతోనే నిర్వహించాయి. ఇలాంటి అసమగ్ర సర్వేలు సమాజంలో సందేహాలను కల్పిస్తాయి. ఈ నేపథ్యంలో రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది" అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు.
పాదర్శకంగా నిధులను కేటాయించాలి: ఖర్గే
కేంద్రం కులగణన కోసం పారదర్శకంగా నిధులను కేటాయించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. తాము ముందు నుంచి జాతీయ స్థాయిలో కులగణనకు డిమాండ్లు చేస్తున్నామని, నిధుల కేటాయింపు జరిగితే కులగణన ప్రారంభమవుతుందన్నారు. ఇంతకాలం మోదీ సర్కారు కులగణన పేరెత్తితే.. విపక్షాలు సమాజాన్ని విభజించాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించిందన్నారు.
ఆలస్యమైనా మంచి నిర్ణయం: జైరాంరమేశ్
కులగణనపై మోదీ సర్కారు ఆలస్యంగా స్పందించినా ఇది మంచి నిర్ణయమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ అన్నారు. అసలు కులగణన జరపక పోవడం కంటే ఆలస్యమైనా ఆమ%ా

## సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శు క్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐ. వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌ను ఏసీబీ అధికారులు గురువారం తనిఖీ చేశారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



కేసు తొలగింపునకు లంచం డిమాండ్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆధ్వర్యంలో అధికారులు ఈ దాడులు నిర్వహించారు. ఘటనలో పోలీస్ హోంగార్డు సంతోష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.
ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఫిర్యాద దారుడు వ్యక్తిగత పనుల నిమిత్తం దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లచ్చపేట నుంచి మిరుదొడ్డి మీదుగా హైదరాబాద్ కు వెళుతున్న క్రమంలో మిరుదొడ్డి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి స్థానికుడైన రాజు వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రాజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే క్రమంలో హోంగార్డు సంతోష్ ఫిర్యాదుదారుడు, రాజు పరస్పర సమ్మతితో వ్యవహారం సర్దుబాటు కాంప్రమైజ్, చేస్తానన్నారు. ఇందుకుగాను 15వేలు లంచం ఇవ్వాలని హోంగార్డు సంతోష్ గౌడ్ ఫిర్యాదారుడు ని డిమాండ్ చేశారు. 10 వేలకు కు ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం అడగడం దానిపై అసంతృప్తి చెందిన అమీర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఒప్పంద ప్రక్రియలో హోంగార్డు సంతోష్ 2 వేలు స్వీకరించారు. మిగతా 8 వేలలో పరోక్షంగా ముట్టజెప్పాలని సూచించారు. అందులో గ్రామానికి చెందిన హోటల్ నిర్వాహకుడికి 2 వేలు, మద్యం దుకాణ కార్మికుడికి 3 వేలు, ద్విచక్ర వాహన మరమ్మత్తుదారుకు మరో 3 వేలు రాజుకు ఇవ్వాలని సూచించారు. మిగిలిన 2 వేలు ఫిర్యాదుదారుణ వద్ద ఉన్నాయి. లంచం వ్యవహారంలో ముగ్గురిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ లో విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు హోంగార్డు సంతోష్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలిభూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి.నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలుఅర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి
భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి
భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్‌ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.
పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.
భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.
ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.
పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.
గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.
ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.
600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.
పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.
హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

జగిత్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల మే 1వ తేది నుండి 31 వరకు, పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చరిత్రాత్మకం:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

ఉదయం న్యూస్



కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేస్తామని ప్రకటించిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మరియు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు హైదరాబాద్ బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్య ను కలిసి చాలువతో సన్మానం చేశారు. హైదరాబాద్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ. ఇది చారిత్రాత్మక నిర్ణయం అని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య. సుదీర్ఘమైన పోరాట ఫలితం అని అన్నారు, జనగణనలో కుల గణన చేసి బీసీ జనాభా లెక్కలు పక్కాగా తీస్తే బీసీలకు అన్ని రంగాల్లో జనాభా ప్రతిపాదికన సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ తేదీన జిల్లాలో నిర్వహించే యూజీ నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే

### విద్యార్థులు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని

### జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



యూజీ నీట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తదితర ఏదేని ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొని రావాలని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 883
మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను సమకూర్చడం జరిగిందని ఆర్టీసీ బస్సులను కూడా విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు.

## సోనియా రాహుల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



సోనియా రాహుల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక మలుపు ఏర్పడింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది.
ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి దర్యాప్తు కొనసాగుతుండగా, ఇప్పుడు కోర్టు నుండి నోటీసులు రావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్.. పారిశ్రామిక దిగ్గజాలకు పద్మ అవార్డులు



కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది పారిశ్రామిక దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజం ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ప్రకటించారు. పది మందిలో అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకా, ఓంకార్ సింగ్ పహ్వా వంటి ప్రముఖులు ఉన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది వాణిజ్య, పరిశ్రమల విభాగానికి చెందిన దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామికవేత్త, భారత్‌లో వాహన పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేసిన ఒసాము సుజుకీ (94) ఉన్నారు. మరణానంతరం ఆయనకు పద్మ విభూషణ్ ప్రకటించారు. జపాన్‌కు చెందిన వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆయన. భారత ప్రభుత్వంతో కలిసి మన దేశంలో మారుతీ సుజుకీ సంస్థను స్థాపించారు. ఇప్పుడు ఆ సంస్థ దేశంలోనే అగ్రగామి వాహన సంస్థగా ఎదిగింది. 1981 సమయంలో ఒసాము తీసుకున్న సాహసోపేత నిర్ణయమే ఈ సంస్థ ఆవిర్భావానికి కారణంగా చెబుతారు. 2007లో మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ నుంచి భారత ప్రభుత్వం వైదొలిగింది. దీంతో సుజుకీ మోటార్ మెజార్టీ వాటా దక్కించు కుంది. మారుతీ సుజుకీ ఇండియా పేరు మార్చి సేవలందిస్తున్నారు. గత శనివారం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించింది కేంద్రం.

ఇక నల్లి సిల్క్స్ అధినేత కుప్పుస్వామి చెట్టికి పద్మ భూషణ్ ప్రకటించింది కేంద్రం. 1958 నుంచి నల్లి సిల్క్స్ కంపెనీని నిర్వహిస్తున్నారు. 2000లో తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి, 2003లో కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాలతో సత్కరించాయి. ఆయన 1940లో కాంచీపురంలో పద్మశాలీ కుటుంబంలో జన్మించారు. భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేశారని చెప్పవచ్చు. ఇక పారిశ్రమక రంగంలో మరో వ్యక్తికి పద్మ భూషణ్ లభించింది. ఆయనే జైడస్ లైఫ్ సైన్సెస్ ఛైర్మన్ పంకజ్ పటేల్. ప్రస్తుతం ప్రపంచ 100 మంది ధనవంతుల్లో ఒకరిగా 24వ ర్యాంకులో కొనసాగుతున్నారు. విటమిన్ల తయారీ కోసం 1952లో ఆయన తండ్రి స్థాపించిన క్యాడిలా హెల్త్ కేర్‌లో 1976లో చేరి ప్రస్తుతం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పద్మ శ్రీ అందుకున్న వాణిజ్య దిగ్గజాల్లో అరుంధతీ భట్టాచార్య ఉన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1977లో పీఓగా చేరి 2013లో ఆ బ్యాంకు ఛైర్ పర్సన్‌గానూ సేవలందించారు. ఎస్‌బీఐ తొలి మహిళా ఛైర్ పర్సన్‌గానూ రికార్డ్ సృష్టించారు. మరోవైపు.. పద్మ శ్రీ అందుకున్న పారిశ్రామిక దిగ్గజాల్లో పవన్ గోయెంకా ఉన్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఎండీగా పదవీ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం భారత్ స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస్ ఛైర్మన్‌గా ఉన్నారు. పద్మ శ్రీ అవార్డు అందుకున్న మిగిలిన వారిలో ఓంకార్ సింగ్ పాహ్వా (అవాన్ సైకిల్స్), ప్రశాంత్ ప్రకాస్ (యాక్సెల్ పార్టనర్స్), ఆర్జీ చంద్రమోగన్ (హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్), సాలీ హెల్కర్ (రేష్వా సొసైటీ), సజ్జన్ భజంకా (సెంచురీ ప్లైబోర్డ్స్)

# జీసీసీ విస్తరణ.. 1800 కొత్త ఉద్యోగాలు!




భాగ్యనగరానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరువతో పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఆర్థిక సేవల సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడుతోంది. భారీగా పెట్టుబడులు పెడుతోంది. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తుండడం, అన్ని రకాల మౌలిక వసతులు, మానవ వనరులు అందుబాటులో ఉన్న క్రమంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవలే దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి తెలిసింది. ఇప్పుడు మరో సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోంది. అదే స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ యూబీఎస్. ఈ సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడతామని ప్రకటించింది. హైదరాబాద్‌లోని తమ జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్) విస్తరిస్తామని యూబీఎస్ ఇండియా ఛైర్మన్ హరాల్డ్ ఎగ్గెర్ వెల్లడించారు. జూరిచ్‌లో కాన్ఫెడరేషన్ సూస్సీ అండ్ స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ ప్రత్యేకంగా ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రితో సమావేశమైనట్లు యూబీఎస్ ఇండియా ఛైర్మన్ తెలిపింది. ఈ క్రమంలోనే ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో హైదరాబాద్ జీసీసీ విస్తరిస్తామని తెలిపారు. దీని ద్వారా కొత్తగా 1800 మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఫైనాన్స్ సహా ఇతర కీలకమైన విభాగాల్లో యూబీఎస్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఈ జీసీసీ కేంద్రాన్ని విస్తరిస్తున్నట్లు హరాల్డ్ ఎగ్గెర్ తెలిపారు. నైపుణ్యవంతులైన మానవ వనరుల లభ్యత, ఇతర సానుకూలతలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

మరోవైపు.. భారత్‌లో ఇప్పటి వరకు ఏర్పాటైన జీసీసీల్లో 11 శాతం హైదరాబాద్‌లోనే ఉండడం విశేషం. భవిష్యత్తులో మరెన్నో జీసీసీ కేంద్రాలను హైదరాబాద్ ఆకర్షిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో మొత్తం 40 ఎకరాల్లో కొత్త డేటా కేంద్రం నెలకొల్పుతామని కంట్రోల్ ఎస్ కంపెనీ ఛైర్మన్ శ్రీధర్ పిన్నపు రెడ్డి ఇటీవలే తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న చందనవెల్లి ఇండస్ట్రీయల్ పార్కులో ఈ డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ డేటా కేంద్రం సామర్థ్యం 600 మెగావాట్లు ఉంటుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న డేటా సెంటర్ల సామర్థ్యం 52 మెగావాట్లేనని, తమ కొత్త సెంటర్ అమలులోకి వస్తే ఒక్కసారిగా సామర్థ్యం పెరుగుతుందన్నారు. అతి పెద్ద డేటా కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లయితే హైదరాబాద్ ఐటీ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదునిక శీతలీకర ణ వ్యవస్థలతో పర్యావరణ హితంగా ఈ కొత్త డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# ఉద్యోగులకు స్విగ్గీ మరో జాక్‌పాట్..

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ మరోసారి తమ ఉద్యోగులకు జాక్‌పాట్ ప్రకటించింది. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులకు కోట్లలో ప్రయోజనం చేకూరనుంది. మరోసారి ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఇస్తోంది. గతేడాది నవంబర్‌లోనే ఈఎస్ఓపీఎస్ ఇవ్వగా మరోసారి రూ.1171 కోట్లు విలువైన షేర్లు ఇస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల్లో ఒకటైన స్విగ్గీ తమ ఉద్యోగులకు మరోసారి జాక్‌పాట్ ప్రకటించింది. తమ ఈ మేరకు గత గురువారం జనవరి 25వ తేదీనే స్టాక్ ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో ఈ వివరాలు వెల్లడించింది.

'స్విగ్గీ ఈఎస్ఓపీ ప్లాన్ 2015, స్విగ్గీ ఈఎస్ఓపీ ప్లాన్ 2021లో భాగంగా మరోసారి అర్హులైన ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్స్ ఇచ్చేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అర్హులైన వారికి మొత్తంగా 2,61,93,411 ఈక్విటీ షేర్లు కేటాయించనున్నాం' అని ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో స్విగ్గీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ రూ.2.23




కోట్ల నుంచి రూ.2.26 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. స్విగ్గీ మొత్తంగా మూడు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్స్ తీసుకొచ్చింది. అందలో 2015, 2021, 2024 ఉన్నాయి. మొత్తంగా 230 మిలియన్ షేర్లను కేటాయిస్తోంది. సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు షేర్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా ఈ షేర్లు ఇస్తోంది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారితో పాటుగా అర్హులైన కొందరు ఉద్యోగులకు సైతం ఈఎస్ఓపీ కింద షేర్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోనున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఫుడ్ డెలివరీ మేజర్ స్విగ్గీ గతేడాది 2024, నవంబర్ నెలలోనే సుమారు 500 మంది అర్హులైన ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా షేర్లు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి ఈఎస్ఓపీ ప్రకటించింది. వివిధ ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ స్కీమ్స్ ద్వారా 2.61 కోట్ల షేర్లు కేటాయిస్తున్నట్లు స్విగ్గీ ప్రకటించింది.

ఈ క్రమంలో స్విగ్గీ షేరు ధర గత శుక్రవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి రూ.448.85 వద్ద స్థిరపడింది. ఈ సారి ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా కేటాయిస్తున్న 2.61 కోట్ల షేర్లు ఇస్తుండగా వాటి మొత్తం విలువ రూ.1171 కోట్లుగా ఉంటుందని తెలిపింది. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త తరం కంపెనీల్లో చాలా వరకు ఈఎస్ఓపీ బైబ్యాక్స్ చేపట్టాయి. అందులో స్విగ్గీ, మీషో, పర్పుల్, అర్బన్ కంపెనీ, వాట్ ఫిక్స్, పాకెట్ ఎఫ్ఎమ్, దెహాత్, మైగేట్ వంటివి ఉన్నాయి.

# రుణగ్రహీతలకు ఎస్బీఐ శుభవార్త..




బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది.

బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో గృహ, వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర రుణాలపై చెల్లించే ఈఎంఐలు తగ్గనున్నాయి. ఈ నూతన రేట్లు శనివారం నుంచి అమలులోకి వచ్చాయి. రిజర్వుబ్యాంక్ ఇటీవల రెపోరేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎస్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది.

దీంతో ఈబీఎల్ఆర్ రేటు పావు శాతం తగ్గించడంతో రేటు 9.15 శాతం నుంచి 8.90 శాతానికి దిగొచ్చింది. అలాగే ఆర్ఎల్ఎల్ఆర్ కూడా 8.50 శాతానికి దించింది. ఆర్బీఐ విధించిన రెపోరేటు ఆధారంగా బ్యాంకులు దీనికి అనుగుణంగా రుణాలపై వడ్డీరేట్లను నిర్ణయిస్తుంటాయి. సెంట్రల్ బ్యాంక్ గతవారంలో రెపోరేటును తగ్గించడంతో బ్యాంకులు ఒక్కొక్కటి రుణాలపై వడ్డీరేటును తగ్గిస్తున్నాయి. ఎస్బీఐ కూడా ఈ నిర్ణయం తీసుకున్నది. కానీ, మార్జినల్ కాస్ట్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్), బేస్‌రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు(బీపీఎల్ఆర్)ని యథాతథంగా ఉంచింది బ్యాంక్.

ఎస్బీఐకి రూ.30 కోట్లు తెలంగాణకు చెందిన రిఫైనరీ కంపెనీ శీతల్ రిఫైనరీస్ లిమిటెడ్, మరికొన్ని సంస్థల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.30 కోట్లకుపైగా విలువైన ఆస్తులను రికవరీ చేసి ఎస్బీఐకి అప్పగించింది.

మరిన్ని బ్యాంకులు కూడా..

ఎస్బీఐ బాటలోనే మరిన్ని బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించాయి. వీటిలో కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లు ఉన్నాయి. దీంట్లో కెనరా బ్యాంక్ ఆర్ఎల్ఎల్ఆర్‌తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం నుంచి 9 శాతానికి దించింది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా బీఆర్ఎల్ఎల్ఆర్ వడ్డీరేటును 8.90 శాతానికి దించింది. ఈ వడ్డీరేట్లు ఈ నెల 10 నుంచే అమలులోకి వచ్చాయి. అలాగే ఈ నెల 7 నుంచి అమలులోకి వచ్చేలా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎల్ఎల్ఆర్ రేటుని 9.35 శాతం నుంచి 9.10 శాతానికి తగ్గించింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కూడా 9.10 శాతానికి తగ్గించగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెపోతో అనుసంధానమై రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం 9 శాతానికి తగ్గించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సైతం ఆర్ఎల్ఎల్ఆర్ వడ్డీరేటును 9 శాతానికి కోత పెట్టింది.



## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కలసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రికి సూర్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు అలాగే అత్యంత ఆప్తులేన సూర్యనారాయణ రెడ్డికి డిసిసి చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే సూర్యనారాయణ రెడ్డికి కడప డిసిసిబి చైర్మన్ ఇప్పించే విషయంలో సహకరించిన జిల్లా టిడిపి నేతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాము. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... కడప జిల్లా డీసీసీ బ్యాంకు ద్వారా జిల్లా రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

# నా ఇన్‌స్టాగ్రామ్ హ్యాక్ అయింది..

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన కనిపిస్తోంది. అయితే తాజాగా మోనాలిసా ఒక కొత్త వీడియోను రిలీజ్ చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్లు ఆ వీడియోలో మోనాలిసా వెల్లడిం చింది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు.. తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టడంతో స్వగ్రామానికి వెళ్లిపోయిన మోనాలిసా.. తన ఇల్లుకు సంబంధించిన వీడియోను తాజాగా ట్విటర్‌లో షేర్ చేసింది. గత కొన్ని రోజులుగా ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చూసినా.. ఏ మీడియాల్లో చూసినా మోనాలిసా భోస్లే ఫోటోలు, వీడియోలే వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆమె ఫోటోలు, వీడియోలను తెగ వైరల్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీసిన వీడియో తెగ వైరల్ కాగా.. అందులో ఉన్న మోనాలిసా.. అందరి దృష్టిని ఆకర్షించింది. తేనెకళ్లు, డస్కీ స్కిన్, స్వచ్ఛమైన చిరునవ్వుతో యూత్‌ను మత్తెక్కిస్తోంది. దీంతో మహా కుంభమేళాకు వెళ్లిన భక్తులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు.. మోనాలిసా వెంటపడుతున్నారు. ఈ క్రమం లోనే అక్కడికి వచ్చే వారి తాకిడి తట్టుకోలేక మోనాలిసా తండ్రి ఆమెను తమ స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు పంపించేశారు. ఈ క్రమంలోనే ఇటీవలె తన స్వస్థలానికి వెళ్లిన మోనాలిసా.. తన సోషల్ మీడియా అకౌంట్‌ను ఎవరో హ్యాక్ చేశారని తెలిపింది. తనను సపోర్ట్ చేస్తూ.. తనపై ప్రేమ చూపిస్తున్న వారందరికీ మోనాలిసా థ్యాంక్స్ చెప్పింది. ఈ క్రమంలోనే తన గ్రామం, తన ఇల్లు గురించి వివరించింది. తమ కుటుంబం నివసించే ఇల్లు ఎలా ఉందో అందులో చూపించింది. అది మా సొంత ఇల్లు అని.. ఆ గ్రామంలో 100 మందికి పైగా జనం ఉంటున్నారని పేర్కొంది. తాను మహా కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్షలు అమ్మడానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లినట్లు చెప్పింది. అయితే తాను సోషల్ మీడియాలో ఓవర్‌నైట్‌లో వైరల్ అయి.. సెలబ్రిటీని కావడంతో అక్కడ దండలు అమ్మడం కుదరలేదని చెప్పింది. ఒకానొక దశలో తనను కాపాడటం కూడా తన కుటుంబ సభ్యులకు కష్టంగా మారిందని తెలిపింది. అదే సమయంలో ప్రస్తుతం తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీని కూడా ఎవరో హ్యాక్ చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన ఐడీని హ్యాక్ చేసిన తిరిగి ఇవ్వాలని.. తాను ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఎంతో కొంత సంపాదించాలనుకున్నానని మోనాలిసా వెల్లడించింది. తనకు సోషల్ మీడియాలో సపోర్ట్ చేస్తున్న ప్రతీ ఒక్కరికీ మోనాలిసా ధన్యవాదాలు తెలిపింది. అన్ని పరిస్థితులు బాగుంటే మరోసారి కుంభమేళాకు వస్తానని మోనాలిసా స్పష్టం చేసింది. ఇటీవల మహా కుంభమేళాలో వైరల్ అయిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి వెళ్లిన యూత్, భక్తులు, మీడియా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు తెగ వెంటపడ్డారు. ఆమెతో ఫోటోలు దిగేందుకు, ఇంటర్వ్యూలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఆమె ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తూ.. తెగ ఇబ్బంది పెట్టారు. దీంతో ఆమె వ్యాపారం తగ్గిపోయింది. ఇక మోనాలిసాను కాపాడుకు నేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎప్పుడూ వెంట ఉండటంతో వాళ్ల వ్యాపారం కూడా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అక్కడే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా తయారవు తుందని భావించిన మోనాలిసా కుటుంబం ఆమెను తమ స్వగ్రామానికి పంపించేశారు.

## ఉపాధ్యాయ లోకానికి దార్శనికుడు దాచూరి

-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా

బద్వేలు ఉదయం ప్రతినిధి




దాచూరి రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ కార్యాలయము నందు శుక్రవారం ఉదయం దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ను రాష్ట్రంలో బలమైన సంఘంగా రూపొందించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దాచూరి రామిరెడ్డి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయులకు అనేక రాయితీలను సాధించి పెట్టారని తెలిపారు. విద్యారంగ వినాశకర విధానాలు అవలంబించినప్పుడు ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసిన ఉద్యమ నాయకుడు దాచూరి అని పేర్కొన్నారు. తన జీతాన్ని, జీవితాన్ని ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితం చేసిన త్యాగశీలి అన్నారు. ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో తన ఖర్చులకు పోను మిగిలిన సొమ్మును యుటియఫ్ సంఘానికి ప్రజా సంఘాలకు జమ చేశారన్నారు.

ఉపాధ్యాయులకు సంఘ నాయకులకు దాచూరి రామిరెడ్డి లాంటివారు దిక్సూచి అని తెలిపారు. నేటి ఉపాధ్యాయ లోకం ఆయన అడుగుజాడల్లో పయనించడంతో పాటు బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలిచి ప్రభుత్వ విద్యా పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహమ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,కేదార్నాథ్, ప్రకాష్ బాబు, దావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లోపే స్కైవాక్ అందుబాటులోకి..

హైదరాబాద్: మెహిదీపట్నం జంక్షన్ వద్ద పాదచారుల కష్టాలు తీర్చేందుకు హెచ్ఎండీఏ నిర్మిస్తున్న స్కైవాక్ జూన్ నాటికి పూర్తి కానుంది. రక్షణ శాఖ అనుమతి ఆలస్యం కావడంతో పనులు ఆలస్యమైనప్పటికీ.. ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.32.97 కోట్లతో నిర్మిస్తున్న ఈ స్కైవాక్‌లో 5 ప్రవేశ/నిష్క్రమణ మార్గాలు, 2 టన్నెల్ మార్గాలు ఉంటాయి. రైతుబజార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు పాదచారులకు సురక్షితమైన మార్గం లభిస్తుంది. వాణిజ్య ప్రాంతంలో షాపులు ఏర్పాటు చేసి ఆదాయం పొందనున్నారు.



మొత్తం 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.32.97 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మెహిదీపట్నం బస్‌బే ప్రాంతం నుంచి రైతుబజార్ వరకు.. ఇతర ముఖ్య మైన మార్గాల నుంచి పాదచారులు సుల భంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం మొత్తం 5 వేర్వేరు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు.

హైదరాబాద్ నగరంలోని మెహిదీపట్నం జంక్షన్ వద్ద నిత్యం ఎదురయ్యే పాదచారుల కష్టాలకు త్వరలోనే తెరపడనుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఇక్కడ నిర్మిస్తున్న అత్యాధునిక స్కైవాక్ పనులు వచ్చే జూన్ నాటికి పూర్తి చేసేందుకు శరవేగంగా కృషి చేస్తోంది. ఇప్పటికే స్కైవాక్‌లోని రెండు వైపులా నడిచేందుకు వీలైన మార్గాల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. అంతేకాకుండా.. మెహిదీపట్నం బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయం పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

వాస్తవానికి ఈ స్కైవాక్ నిర్మాణం ముందుగానే పూర్తి కావాల్సి ఉండగా.. రక్షణ శాఖ కోరిన కొన్ని ప్రత్యేకమైన డాక్యుమెంట్లను సమర్పించడంలో జరిగిన ఆలస్యం.. ఇతర సాంకేతిక కారణాల వల్ల కొంత జాప్యం జరిగింది. అయితే.. తాజాగా సంబంధిత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించడంతో పనుల్లో వేగం పెంచారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని హెచ్ఎండీఏ అధికారులు పట్టుదలగా ఉన్నారు.

ఈ స్కైవాక్‌ను మొత్తం 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.32.97 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మెహిదీపట్నం బస్‌బే ప్రాంతం నుంచి రైతుబజార్ వరకు.. ఇతర ముఖ్యమైన మార్గాల నుంచి పాదచారులు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం మొత్తం 5 వేర్వేరు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. స్కైవాక్‌కు ఇరువైపులా రెండు ప్రత్యేకమైన టన్నెల్ మార్గాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

ముంబయి జాతీయ రహదారిపై ఉన్న అత్యంత రద్దీ ప్రాంతమైన రైతుబజార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలను తగ్గించడమే ఈ స్కైవాక్ ప్రధాన లక్ష్యం. దాదాపు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వాణిజ్య ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారు. దీనివల్ల నిత్యం వేలాది మంది వాహనాలతో రద్దీగా ఉండే మెహిదీపట్నం జంక్షన్‌ను పాదచారులు ఎటువంటి ప్రమాదం లేకుండా దాటేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మెహిదీపట్నం బస్టాప్‌తో పాటు రైతుబజార్ ప్రాంతంలో రోజూ వేలాది మంది ప్రజలు రోడ్డు దాటుతుంటారు. ఈ సమయంలో వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల తరచూ పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికే హెచ్ఎండీఏ ఇక్కడ స్కైవాక్ నిర్మాణాన్ని చేపట్టింది.

ఇంట్లో గొడవ పడి డ్రైవింగ్ చేయొద్దు.. ఈ స్కైవాక్‌లో ఆధునిక సౌకర్యాలైన ఎలివేటర్లు, రెండు ఇంటర్మీడియట్ టన్నెల్ వాక్‌లు, రైతుబజార్, డిఫెన్స్ కాంపౌండ్ వాల్, బస్‌బే ఏరియా, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ మరియు రేమాండ్ షోరూమ్ ప్రాంతా ల్లో ప్రవేశ, ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా.. వాణిజ్య ప్రాంతంలో కాఫీ షాపులు, వివిధ రకాల లాంజ్‌లను ఏర్పాటు చేసి వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా హెచ్ఎండీఏ ఆదాయం పొందేలా కూడా దీనిని డిజైన్ చేశారు. ప్రస్తుతం టన్నెల్ మార్గాల పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే లిఫ్ట్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.



## రేపటి నుంచి హాస్టల్స్ మూసివేత..

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 1 నుండి మే 31 వరకు వేసవి సెలవులు ప్రకటించి.. క్యాంపస్‌లోని హాస్టళ్లు , మెస్‌లను మూసివేసింది. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు.. నీరు, విద్యుత్ కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1న తిరిగి తెరుస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ విద్యార్థులకు కొంత ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది. ఈ చర్య విద్యార్థుల్లో చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమైన ప్రకటన వెలువడింది. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని హాస్టళ్లు , మెస్‌లను రేపటి నుండి అంటే మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు పూర్తిగా మూసివేయనున్నట్లు చీఫ్ వార్డెన్ తాజాగా ఒక సర్క్యులర్ ద్వారా తెలియజేశారు. ఈ నిర్ణయానికి ప్రధాన కారణం రాష్ట్రంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, తాగునీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉండటమేనని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులందరూ సహకరించాలని విశ్వవిద్యాలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్తర్వులు మే 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం, జూన్ 1వ తేదీన తిరిగి హాస్టళ్లు , మెస్‌లను తెరుస్తామని అధికారులు తెలిపారు. అయితే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో వేసవి సెలవులు ప్రకటించడం.. హాస్టళ్లు, మెస్‌లను ఒక నెల రోజుల పాటు మూసివేయడం ప్రస్తుతం విద్యార్థుల్లో, విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విశ్వవిద్యాలయాలు విద్యా సంవత్సరం ముగిసిన తర్వాతే వేసవి సెలవులు ప్రకటిస్తాయి. మధ్యలో ఇలా సెలవులు ఇవ్వడం.. హాస్టళ్లను మూసివేయడం చాలా అరుదుగా జరుగుతుంది.

ఈ నిర్ణయంపై విద్యార్థులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు విద్యార్థులు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. మరికొందరు మాత్రం తమ చదువుకు అంతరాయం కలుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పరిశోధన చేసే విద్యార్థులు.. పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఈ సెలవులు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయం ఈ సమయంలో విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు లేదా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందా అనేది వేచి చూడాలి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలోని పురాతన.. ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో ఒకటి. ఇక్కడ రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు వచ్చి చదువుకుంటారు. విశ్వవిద్యాలయంలో ఎక్కువ సంఖ్యలో హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో వేలాది మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. హాస్టళ్లు మూసివేయడం వల్ల ఈ విద్యార్థులందరూ నెల రోజుల పాటు తమ స్వస్థలాలకు వెళ్లాల్సి ఉంటుంది. తిరిగి జూన్ 1న విశ్వవిద్యాలయం తెరిచిన తర్వాత వారు మళ్లీ రావాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ విద్యార్థులకు కొంత ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది.

## అజారుద్దీన్‌కు హైకోర్టులో రిలీఫ్..

హైదరాబాద్: ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నార్త్ స్టాండ్ పేరు తొలగించవద్దని హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ ఛైర్మన్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ స్టే ఇచ్చింది. రెండు దశాబ్దాల పాటు టీమిండియాకు సేవలందించానని, పదేళ్లు కెప్టెన్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించానని అజారుద్దీన్ తన వాదనను వినిపిస్తున్నారు. పేరు తొలగింపు అనేది మాజీ క్రికెటర్ ప్రతిష్టకు భంగంకలిగించడమే కాకుండా జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను ఉల్లంఘించేలా ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది





వాదించారు.

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగిం చాలనే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్‌మన్ నిర్ణయంపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హెచ్‌సీఏను ఆదేశించింది. ఈ ఆదేశాలతో అజారుద్దీన్‌కు ఊరట లభించింది. అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిధుల దుర్వినియోగ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ విచారిస్తున్న నేపథ్యంలో పేరు తొలగింపు అంశం తెరపైకి వచ్చింది. దీంతో అజారుద్దీన్ హైకోర్టును ఆశ్రయించడంతో తాజా నిర్ణయం వెల్లడించింది.

2019 సెప్టెంబర్‌లో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ ఎన్నికయ్యారు. ఆ సమయంలో సంఘ సభ్యుల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాల కారణంగా ఆయన కొంతకాలానికే అజారుద్దీన అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించబడ్డారు. ఆ తర్వాత 2021లో తిరిగి ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు అనుమతి లభించింది. కానీ, ఆయన పాలన ఎప్పుడూ వివాదాస్పదంగానే కొనసాగింది. అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అజారుద్దీన్.. స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు స్వయంగా తన పేరును పెట్టుకున్నారని లార్డ్స్ క్రికెట్ క్లబ్ హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించింది. పిటిషన్ విచారించిన అంబుడ్స్‌మన్ ఈశ్వరయ్య.. స్టాండ్‌కు తనంతట తాను తన పేరు పెట్టుకోవడం విరుద్ధ ప్రయోజనాలు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. వెంటనే అజారుద్దీన్ పేరు తొలగించాలని ఆదేశించారు. అంతేకాకుండా టికెట్ల జారీలో కూడా ఎక్కడా ఆ పేరు ప్రస్తావించకూడదని స్పష్టంగా పేర్కొన్నారు.

పేరును తొలగించాలన్న అంబుడ్స్‌మన్ తీర్పును సవాల్ చేస్తూ అజారుద్దీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రెండు దశాబ్దాలుగా భారత క్రికెట్ జట్టు తరఫున ఆడాడని, పదేళ్లు కెప్టెన్‌గా సేవలు అందించానని, వెంటనే అంబుడ్స్‌మన్ ఆదేశాలపై స్టే ఇవ్వాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. అంతే కాకుడా.. పేరు తొలగింపు అంశం మాజీ క్రికెటర్ ప్రతిష్టకు సంబంధించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కె. రమాకాంత్ రెడ్డి వాధించారు. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను దెబ్బతీస్తుందని న్యాయస్థానానికి నివేదించారు. అజారుద్దీన్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం స్టే ఇచ్చింది.

అజారుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలపై గత ఏడాది అక్టోబర్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను విచారించింది. ఉప్పల్ స్టేడియంకు సంబంధించిన జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు మరియు ఇతర సామగ్రి కొనుగోళ్లలో దాదాపు 20 కోట్ల రూపాయల మేర అవకతవకలు జరిగాయనేది ప్రధాన ఆరోపణ. ఒకవైపు ప్రతిష్ఠాత్మకమైన లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేయడం, మరోవైపు ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఉండటంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకోర్టు తీర్పుతో అజారుద్దీన్‌కు ఊరట లభించింది.

## ఇల్లు అద్దెకు ఇస్తున్నారా..? నమ్మితే అంతే..!

హైదరాబాద్: మీరు ఆన్‌లైన్‌లో మీ ఇంటిని అద్దెకు ఇవ్వడానికి ప్రకటన పెట్టినట్లయితే తస్మాత్ జాగ్రత్త. మిమ్మల్ని ఆర్మీ అధికారిగా లేదా ప్రభుత్వ అధికారిగా పరిచయం చేసుకుని సైబర్ కేటుగాళ్లు మోసం చేసే ఛాన్స్ ఉంది. అద్దె అడ్వాన్స్ పంపుతామని చెప్పి.. తమ చెల్లింపులు రివర్స్ మోడ్‌లో ఉంటాయని నమ్మబలికే ప్రయత్నం చేయవచ్చు. వారి మాయమాటలు నమ్మితే.. నిండా మునిగే ఛాన్స్ ఉంది. కాబట్టి ఈ కొత్త తరహా మోసాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.



ఈ రోజుల్లో రకరకాల సైబర్ మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఈజీ మనీకి అలవాటుపడి చాలా తెలివిగా ప్లాన్ చేసిన మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. రివర్స్ మోడ్ పేమెంట్ అంటూ అమాయకులకు వల విసురుతున్నారు. ఇల్లు అద్దెకు ఇచ్చేవారిని టార్గెట్ చేస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. సికింద్రాబాద్‌లో ఇళ్లు అద్దెకు ఇవ్వబోయిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయింది. ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకున్న ఒక వ్యక్తి.. అద్దె చెల్లింపులు రివర్స్ మోడ్‌లో ఉంటాయని నమ్మించి ఆమె నుంచి రూ.1.31 లక్షలు కాజేశాడు. ఆన్‌లైన్‌లో ఫ్లాట్ అద్దెకు ఉందని ప్రకటన చూసిన సైబర్ కేటుగాడు.. బాధితురాలికి ఫోన్ చేసి తాను ఆర్మీలో పనిచేస్తున్నానని చెప్పాడు. అడ్వాన్స్ పంపుతానని నమ్మించి, ఆర్మీ చెల్లింపులు రివర్స్ మోడ్‌లో జరుగుతాయని మాయమాటలు చెప్పాడు. అది నమ్మిన మహిళ డబ్బులు పంపగా.. ఆ తర్వాత సదరు కేటుగాడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సైబర్ మోసాలపై ప్రజలకు ఎంత అవగాహన కల్పిస్తున్నా.. నేరగాళ్లు మాత్రం కొత్త పద్ధతులతో అమాయకులను టార్గెట్ చేస్తూనే ఉన్నారు. రివర్స్ పేమెంట్ మోడ్ పేరుతో జరుగుతున్న ఈ తరహా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఈ తరహా మోసాలు హైదరాబాద్ నగరంలో చాలానే జరుగుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తిని ముంబై పోలీసులుగా చెప్పుకున్న సైబర్ నేరగాళ్లు ఒక కేసులో ఇరికించామని బెదిరించి, వెరిఫికేషన్ పేరుతో రూ. 3.5 లక్షలు కాజేశారు. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు దేశవ్యాప్తంగా 13 ఇలాంటి మోసాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. మరో కేసులో ఒక వ్యాపారవేత్తను సైబర్ నేరగాళ్లు అధిక లాభాల పేరుతో మోసం చేశారు. రూ. 9.5 లక్షలు వారి బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి నిందితులను ఢిల్లీలో అరెస్ట్ చేసి బాధితుడికి డబ్బును తిరిగి ఇప్పించారు.

## మాజీ అధికారికి సర్కార్ కీలక పోస్ట్..

ఏపీకి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి కే.ఎస్. శ్రీనివాస్ రాజును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ రాజు గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.



శ్రీనివాస్ రాజు తిరుమల తిరుపతి దేవస్థానం లో సుదీర్ఘకాలం పని చేశారు. ఆయన టీటీడీ జేఈవో కీలక బాధ్యత నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదా రులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. తాజాగా.. సీఎం రేవంత్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు.

ఏపీ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారికి రేవంత్ సర్కార్ కీలక పోస్ట్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఏపీకి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి కే.ఎస్ శ్రీనివాస్ రాజును నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ రాజు తిరుమల తిరుపతి దేవస్థానంలో సుదీర్ఘకాలం పని చేశారు. ఆయన టీటీడీ జేఈవో కీలక బాధ్యత నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. తాజాగా.. సీఎం రేవంత్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు పదవీ విరమణ చేయనున్నారు. ఆమె సేవలను కొనసాగించాలని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమెకు కొత్త బాధ్యతలు అప్పగించింది. శాంతి కుమారిని వైస్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన శాంతి కుమారి తన కెరీర్‌లో కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ వంటి అనేక కీలక పదవులు నిర్వహించారు.

కొవిడ్ సమయంలో ఆమె వైద్యారోగ్య శాఖలో చేసిన కృషి ప్రశంసనీయం. సీఎస్‌గా నియమితులయ్యే ముందు ఆమె అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమెను 2023లో సీఎస్‌గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎం రేవంత్ ఆమెను సీఎస్‌గా కొనసాగించారు. తాజాగా ఆమె అనుభవాన్ని ద్వారా వినియోగించుకోనున్నారు. శాంతి కుమారి స్థానంలో సీనియర్ ఐఏఎస్ రామకృష్ణారావు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## వేసవి సెలవులు.. రేపటి నుంచి ఇంటి వద్దకే గుడ్లు..

తెలంగాణ: మే 1 నుండి జూన్ 1 వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఇంటి వద్దకే పోషకాహారం సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అంగన్‌వాడీ టీచర్లను ఇతర విధుల్లో వినియోగించడం ద్వారా మానవ వనరులను సమర్థవం తంగా ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధిని.. ప్రజల సంక్షేమం పట్ల దాని నిబద్ధతను చాటుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు రేపటి నుండి.. అంటే మే 1వ తేదీ నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో తీవ్రంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు మే 1వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు సెలవులు వర్తిస్తాయి. ఈ వేసవి విరామ సమయంలో.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహారాన్ని వారి ఇళ్ల వద్దకే సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



ఈ ప్రత్యేక ఏర్పాట్ల ప్రకారం.. అంగన్‌వాడీ పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ విధానం ద్వారా గుడ్లు .. ఇతర పోషక విలువలు కలిగిన సరుకులను అందిస్తారు. తద్వారా వేసవి సెలవుల్లో కూడా వారికి సరైన పోషకాహారం అందుతుంది. అయితే.. అంగన్‌వాడీ టీచర్లకు ఈ సెలవుల సమయంలో ఇతర ప్రభుత్వ విధులు నిర్వర్తించే బాధ్యతలను అప్పగించనున్నారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించడం, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకోవడం.. అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా చేరే పిల్లలను గుర్తించడం వంటి పనులను చేయవలసి ఉంటుంది. ఈ చర్యల ద్వారా.. వేసవి సెలవుల సమయంలో కూడా అంగన్‌వాడీ సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద మరియు బలహీన వర్గాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కీలకమైన పోషకాహార మద్దతును అందిస్తాయి. ఈ కేంద్రాలు పిల్లల ప్రాథమిక విద్య , ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వేసవి సెలవుల కారణంగా కేంద్రాలు మూతపడినప్పటికీ.. ప్రభుత్వం లబ్ధిదారులకు పోషకాహారాన్ని నిరంతరంగా అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయం. అలాగే.. అంగన్‌వాడీ టీచర్లను ఇతర విధుల్లో వినియోగించడం ద్వారా మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధిని.. ప్రజల సంక్షేమం పట్ల దాని నిబద్ధతను చాటుతున్నాయి.

## సూర్యాపేట-సిరిసిల్ల నేషనల్ హైవే..
## రైతులకు నో టెన్షన్



సూర్యాపేట: నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్పు చేయాలనే రైతుల డిమాండ్‌కు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సానుకూలంగా స్పందించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రైతుల బృందంతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర అధికారులను కలిశారు. రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసే కొత్త అలైన్‌మెంట్‌ను పరిశీలించాలని ప్రతిపాదించగా, అధికారులు పాత భూసర్వే నిలిపివేసి కొత్త మార్గంపై పరిశీలనకు అంగీకరించారు. దీంతో భూములు కోల్పోతున్న రైతులకు ఊరట లభించింది.

సూర్యాపేట నుండి సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365బీ జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చడానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సూత్రప్రాయంగా అంగీకరించారు. రైతుల భూములను కాపాడేందుకు కొత్త మార్గాన్ని పరిశీలించడానికి వారు సానుకూలంగా స్పందించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు రైతుల ప్రతినిధి బృందంతో కలిసి ఢిల్లీ వెళ్లి జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్‌ను కలిశారు. రైతులు నష్టపోకుండా రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన అధికారులు పాత మార్గానికి సంబంధించిన భూసర్వేను నిలిపివేసి, కొత్త మార్గాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ మార్పుతో రైతులు తమ భూములు కోల్పోకుండా ఊరట చెందనున్నారు.

కాగా, సూర్యాపేట నుండి సిద్దిపేట మీదుగా సిరిసిల్ల నిర్మించే 365బీ జాతీయ రహదారి మొత్తం పొడవు సుమారు 184 కిలోమీటర్లు. సూర్యాపేట, అరవపల్లి, ఫణిగిరి, తిరుమల గిరి, జనగాం, దుద్దెడ, సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా దీనిని నిర్మించనున్నారు. జనగాం నుండి దుద్దెడ వరకు: ఈ 45.57 కిమీ విస్తరణ పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.438 కోట్లు మంజూరు చేసింది. దుద్దెడ నుండి సిరిసిల్ల వరకు 54 కిమీ పొడవును రెండు ప్యాకేజీలుగా విభజించారు. ప్యాకేజీ 1 కింద దుద్దెడ నుండి మల్యాల వరకు (27 కిమీ), ప్యాకేజీ 2 కింద మల్యాల నుంచి సిరిసిల్ల వరకు (27 కిమీ) నిర్మించనున్నారు. ఈ విస్తరణ పనులకు రూ.1100 కోట్ల వ్యయం అంచనా వేయబడింది. సూర్యాపేట వద్ద 65, అరవపల్లి, వంగమర్తి సమీపంలో 365, జనగాం వద్ద 163, సిరిసిల్ల వద్ద తెలంగాణ రాష్ట్ర రహదారి 11ల వద్ద ప్రధాన జంక్షన్లు నిర్మించనున్నారు. అలైన్‌మెంట్ మార్పు, హైవే వెడల్పు తగ్గింపు వంటి డిమాండ్లతో వారు నిరసనలు తెలియజేస్తున్నారు. తాజాగా ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని రైతుల బృందం కేంద్ర అధికారులను కలవగా.. అలైన్‌మెంట్ మార్పుపై వారు సానుకూలంగా స్పందించారు.


# గూగుల్ పే ద్వారా రూ.12 లక్షల వరకు లోన్స్.. ఇలా ఈజీగా అప్లై చేసుకోండి.

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఖర్చులతో అనేక మంది కూడా ఆర్థిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ క్రమంలో లోన్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇలాంటి సందర్భాల్లో గూగుల్ పే ద్వారా ఈజీగా రూ.12 లక్షల వరకు లోన్స్ తీసుకునే ఛాన్సుంది. అది ఎలా అనేది ఇక్కడ చూద్దాం.

ప్రస్తుత జీవనశైలిలో అనేక మందికి ఆర్థిక అవసరాలు క్రమంగా పెరుగుతున్నాయి. సేవింగ్స్ చేసే ధోరణి క్రమంగా తగ్గుతోంది. ఇలాంటి క్రమంలో ఏదైనా పెద్ద మొత్తంలో నగదు కావాలంటే లోన్స్ కోసం అనేక యాప్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వారికి గూగుల్ పే ఈజీగా లోన్స్ అందిస్తోంది. రూ.30,000 నుంచి రూ.12 లక్షల వరకు లోన్లు తీసుకునే అవకాశం ఇస్తోంది. అయితే గూగుల్ పే నేరుగా రుణాలను అందించదు. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా తక్షణ వ్యక్తిగత రుణాలను అందిస్తోంది.

**వడ్డీ రేటు 10.50% నుంచి**

ఈ క్రమంలో బ్యాంకు శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా గూగుల్ పే ద్వారా ఈజీగా లోన్స్ తీసుకోవచ్చు. తక్కువ డాక్యుమెంటేషన్‌తో వీటిని ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. ఈ రుణాలు ప్రత్యేకంగా తక్షణ అవసరాల కోసం రూపొందించబడ్డాయి. పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, టూర్లు లేదా అప్పటికప్పటి ఖర్చులు ఏవైనా కావచ్చు. మీరు Google Pay నుంచి రుణం తీసుకుంటే




10.50% నుంచి 15% వరకు వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది.




# మార్కెట్లకు స్వల్ప నష్టాలు

ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి.

ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.

# చాట్‌జీపీటీకి పోటీగా మెటా ఏఐ యాప్..




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఓపెన్‌ఏఐ సంస్థ చాట్‌జీపీటీ చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను లాంచ్ చేసింది. ప్రత్యేక ఫీచర్లతో ఈ అప్లికేషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీ పేర్కొంది.

లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన కొత్త ఏఐ యాప్‌ను మెటా లాంచ్ చేసింది. ఈ ఏఐతో మాట్లాడటం మరింత సులభమని తెలిపింది. ఎటువంటి ప్రశ్నలకైనా సునాయాసంగా సమాధానం చెప్పగలదని కంపెనీ తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలామంది మెటా ఏఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకూ ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. మెటా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో చాట్‌బాట్‌తో సంభాషిస్తూ డివైజ్‌లో ఇతర యాప్‌లు ఉపయోగించొచ్చు. అంటే మల్టీటాస్కింగ్ చేయొచ్చన్నమాట. ఇకపోతే మైక్రోఫోన్ ఆన్‌లో ఉందని తెలియజేసేందుకు స్క్రీన్‌పై ఓ ఐకాన్ ఉంటుంది. ఈ ఏఐ అసిస్టెంట్‌తో ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ ఫీచర్లను కలిగిఉంటుంది. అయితే దీనికోసం టెక్ట్స్ లేదా వాయిస్ ఏ రూపంలో నైనా ప్రాంప్ట్‌ను అందిచవచ్చు. ఫుల్-డ్యూప్లెక్స్ స్పీచ్ టెక్నాలజీతో రూపొందించిన వాయిస్ డెమోను కూడా మెటా పరిచయం చేసింది. ఈ టెక్నాలజీ సహజమైన సంభాషణలపై శిక్షణ పొందిందని.. ప్రశ్నలకు సమాధానాలు నేరుగా వాయిస్ రూపంలో అందిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఈతరహా సేవలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదిలాఉండగా.. మెటా తన ఏఐ పవర్డ్ రే-బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను భారత్‌లో లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు తన ఏఐ వెబ్ వెర్షన్‌కు మెరుగులద్దుతోంది.



# వన్నె తగ్గిన పసిడి.. 15 శాతం పడిపోయిన డిమాండ్

అధిక ధరల కారణంగా పసిడి వన్నె తగ్గింది. జనవరి-మార్చి మధ్య కాలంలో డిమాండ్ 15 శాతం పడిపోయి, 118.1 టన్నులకు చేరిందని బుధవారం ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడించింది. ధరలు ఎక్కువగా ఉండటంతో విలువపరంగా చూసుకుంటే 22 శాతం పెరిగి, రూ.94,030 కోట్లకు చేరినప్పటికీ.. డిమాండ్ మాత్రం తగ్గింది. 2025లో భారత గోల్డ్ డిమాండ్ 700 టన్నుల నుంచి 800 టన్నుల మధ్యలో ఉంటుందని డబ్ల్యూజీసీ అంచనా వేసింది.

ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 25 శాతం పెరిగింది. ప్రస్తుతం కాస్త దిగొచ్చిందికానీ.. ఒక దశలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.లక్ష కూడా దాటేసింది. ఈ పరిణామాలు కొనుగోలుపై ప్రభావం చూపింది. అయితే అక్షయ తృతీయ, పెళ్లిళ్ల సీజన్ కొనుగోళ్ల సెంటిమెంట్‌కు మద్దతు ఇస్తూనే ఉందని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ తెలిపారు. రికార్డు ధరల కారణంగా వినియోగదారులు చిన్నపాటి, తేలికైన ఆభరణాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొందరేమో ధర తగ్గుతుందని వేచి చూస్తున్నారు. అయితే వివాహాల కారణంగా డిమాండ్ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి

కారణంగా బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దాంతో బంగారు కడ్డీలు, నాణేలకు డిమాండ్ కనిపిస్తోంది. అదే సమయంలో ఆభరణాల డిమాండ్ మొదటి త్రైమాసికంలో 25 శాతం తగ్గి, 71.4 టన్నులకు చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో 95.5 టన్నులుగా ఉంది.

కాగా.. అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతేడాది అక్షయ తృతీయ రోజున 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.73,500 ఉండగా.. ప్రస్తుతం రూ.లక్ష సమీపంలో ఉంది. వెండి కిలో ధర కూడా రూ.86,000 నుంచి ప్రస్తుతం రూ.99,800కు పెరిగింది.

### అక్షయ తృతీయ వ్యాపారం.. రూ.16,000 కోట్లు! కెయిట్ అంచనా

దిల్లీ: అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ధరలు బాగా పెరగడం వల్ల ఈఏడాది వినియోగదారు గిరాకీపై ప్రభావం పడొచ్చ'ని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు.



# రెస్టరంట్ రంగంలో 1.50 కోట్ల ఉద్యోగాలు.. NRAI అంచనా

ప్రభుత్వం 'పరిశ్రమ' హోదా, GSTపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను మంజూరు చేస్తే, రెస్టరంట్ రంగం..2028 నాటికి 1.50 కోట్ల ఉద్యోగాలను సృష్టించగలదని NRAI అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఈ రంగంలో 85 లక్షల మంది పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని నేషనల్ రెస్టరంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు 'జోరావర్ కల్రా' ఈరోజు(బుధవారం) తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షల రెస్టరంట్లకు NRAI ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన అన్నారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లు వారి సొంత ప్రైవేట్-లేబుల్ బ్రాండ్‌లతో త్వరిత-వాణిజ్య రంగంలోకి ప్రవేశించడంపై రెస్టరంట్ల పరిశ్రమ విభేదిస్తోందని ఆయన తెలిపారు. ఈ చర్య న్యాయమైన పోటీని దెబ్బతీస్తుందని, స్వతంత్ర రెస్టరంట్లకు హాని కలిగిస్తుందని NRAI వాదిస్తోంది. ఆహార బిల్లులపై తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీని విధించడాన్ని వ్యతిరేకిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ NRAI, ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టరంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియాతో సహా రెస్టరంట్ సంస్థల పిటిషన్లను మే 9న విచారించడానికి దిల్లీ హైకోర్టు నిర్ణయించింది.

# మైక్రోసాఫ్ట్‌లో 30% కోడింగ్ ఏఐ రాస్తోంది : సత్య నాదెళ్ల



ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కృత్రిమ మేధ వినియోగంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కంపెనీకి సంబంధించి 30 శాతం కోడింగ్‌ను కృత్రిమ మేధ సాయంతోనే రాస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని వెల్లడించారు.

మంగళవారం కాలిఫోర్నియాలోని మెన్లో పార్క్‌లో నిర్వహించిన మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న నాదెళ్ల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడారు. కంపెనీకి సంబంధించి 20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత కోసం ఏఐ ఆధారిత టూల్స్‌పై ఆధారపడటం పెరుగుతోందన్నారు. క్రమంగా వీటి వినియోగం అధికమవు తోందన్నారు. మెటా లామా మోడల్‌పై మాట్లాడిన జుకర్‌బర్గ్.. త్వరలో మరిన్ని ఏఐ మోడళ్లను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.

# ఏఐ ఫీచర్స్‌తో మోటోరోలా ఎడ్జ్ 60 ప్రో



ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరోలా వరుస స్మార్ట్‌ఫోన్‌లను భారతీయ మార్కెట్‌లోకి విడుదల చేస్తోంది. ఇప్పటికే మోటోరోలా ఎడ్జ్ 60, మోటోరోలా ఎడ్జ్ 60 స్టైలస్ ఫోన్లను తీసుకొచ్చిన సంస్థ ఇప్పుడు ప్రీమియం ధరల శ్రేణిలో సరికొత్త ఫీచర్లతో మోటోరోలా ఎడ్జ్ 60ప్రోను విడుదల చేసింది.

మోటోరోలా ఎడ్జ్ 60ప్రో 6.7 అంగుళాల 1.5 ప్యానల్, 120Hz రీఫ్రెష్ రేటు కలిగిన డిస్‌ప్లేతో వస్తోంది. హెచ్‌డీఆర్10ను సపోర్ట్ చేస్తుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌ను కలిగి ఉండటం విశేషం. ఎండలోనూ స్క్రీన్ ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడొచ్చు. ఇక ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్‌ను ఉపయోగించారు. పదహారు 5జీ బ్యాండ్స్‌ను ఇది సపోర్ట్ చేస్తుంది. అవుటాఫ్‌ది ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో ఈ ఫోన్ పని చేస్తుంది. మూడేళ్ల పాట్లు ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇస్తామని మోటోరొలా హామీ ఇస్తోంది. ఇక కెమెరాల విషయానికొస్తే వెనకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా, 10 మెగాపిక్సెల్ టెలిఫొటోలెన్స్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరాలను ఇచ్చారు. అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా మ్యాక్రో కెమెరాగానూ పనిచేస్తుంది. టెలి ఫొటోలెన్స్ కెమెరాను ఉపయోగించి, 3ఎక్స్ వరకూ ఆప్టికల్ జూమ్, 50ఎక్స్ వరకూ సూపర్ జూమ్‌తో ఫొటోలను తీయొచ్చు. ఇక సెల్ఫీల కోసం ముందువైపు 50 మెగాపిక్సెల్ కెమెరాను ఇచ్చారు.

ఇక ధర విషయానికొస్తే 8జీబీ౦256జీబీ వేరియంట్ ధర రూ.29,999 కాగా, 12జీబీ౦256జీబీ వేరియంట్ ధరను రూ.33,999గా నిర్ణయించారు. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై రూ.1500 నుంచి రూ.1000 వరకూ డిస్కౌంట్ లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, మోటోరొలా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ఫోన్లను కొనుగోలు చేయొచ్చు.

# కోరమాండల్ లాభం రూ.578 కోట్లు

హైదరాబాద్: కోరమాండల్ ఇంటర్నేషనల్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఏకీకృత ఖాతా ప్రకారం రూ.5,114 కోట్ల ఆదాయాన్ని, రూ.578.46 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.3,996 కోట్లు, నికర లాభం రూ.164 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే ఆదాయం 28 శాతం, నికర లాభం 252 శాతం మేరకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ.24,444 కోట్లు, నికర లాభం రూ.2,055 కోట్లుగా నమోదయ్యాయి. 2023-24లో ఆదాయం రూ.22,290 కోట్లు, లాభం రూ.1,641గా నమోదయ్యాయి. జిప్సం

ఆధారిత నిర్మాణ సామగ్రి ఉత్పత్తి కోసం కోరమాండల్ కెమికల్స్‌లో రూ.65 కోట్ల వరకూ ఈక్విటీ పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఫలితాల సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎస్.శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ.. విక్రయాలు పెరగడంతో ఆదాయాల్లో వృద్ధి కనిపించిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర, తమిళనాడుల్లోనూ రిటైల్ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన 100 కేంద్రాలతో కలిసి మొత్తం 900 విక్రయ కేంద్రాలున్నాయని పేర్కొన్నారు.

# ఫోన్ నంబర్ షేర్ చేసిన పాయల్..



పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం నెట్టింట్లో వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. పాయల్ రాజ్‌పుత్ ఇంట్లో ఓ పెట్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ పెట్‌కి ఇంకో ఐదు పిల్లలు తోడైనట్టుగా కనిపిస్తోంది. వీటన్నంటి కోసం పాయల్ సపరేట్‌గా ఓ షెల్టర్‌ను చూస్తోందట. పెట్స్ కోసం చూస్తున్న ఈ షెల్టర్‌తో తనకు సపోర్ట్ చేయాలని పాయల్ కోరింది. ఈమేరకు ఫోన్ నంబర్‌ను షేర్ చేసింది.

పాయల్ రాజ్‌పుత్ తాజాగా ఓ పోస్ట్ వేసింది. అందులో తన పెట్స్ గురించి ఓ షెల్టర్ కోసం ప్రయత్నిస్తున్నట్టుగా కనిపిస్తోంది. దీని కోసం తన టీంలోని ఓ మెంబర్ ఫోన్ నంబర్‌ను పోస్ట్ చేసింది. పాయల్ అసలే పెట్ లవర్ అన్న సంగతి తెలిసిందే. ఇక పాయల్ ఇప్పుడు తన పెట్స్ కోసం ఆరాట పడుతోంది. రీసెంట్‌గా పాయల్ ఇంట్లో ఉన్న పెట్‌కి పిల్లలు పుట్టినట్టుగా ఉన్నారు. ఇప్పుడు ఇంటి నిండా పెట్స్ అయినట్టుగా కనిపిస్తోంది. అందుకే పెట్స్ కోసం సపరేట్‌గా షెల్టర్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నంలో పాయల్ ఉన్నట్టుగా తెలుస్తోంది.

పాయల్ తాజాగా తన టీం మెంబర్‌లోని ఎవరో ఒకరి ఫోన్ నంబర్‌ను ఇలా షేర్ చేసినట్టుగా కనిపిస్తోంది. ఆ ఫోన్ నంబర్ షేర్ చేస్తూ.. పెట్స్ షెల్టర్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయమని కోరింది. ప్రస్తుతం అయితే పాయల్ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. అటు సినిమా ఆఫర్లు ఎక్కువగా రావడం లేదు.. ఇటు తండ్రికి సర్జరీ జరుగుతోంది.

టాలీవుడ్‌లో పాయల్‌కి ఇప్పుడు ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. మంగళవారం ఓ మోస్తరుగా హిట్ అయినా కూడా పాయల్‌కి మాత్రం కలిసి రాలేదు. పాయల్ నటన బాగానే ఉందని ప్రశంసలు వచ్చినా.. ఆఫర్లు మాత్రం అంతగా రాలేదు. ఇక మంగళవారం సీక్వెల్ అనౌన్స్ చేసినా కూడా అందులో పాయల్ కనిపించే ఛాన్స్ లేదని క్లారిటీ వచ్చింది. అజయ్ భూపతి వేరే హీరోయిన్‌ను తీసుకుంటున్నాడని సమాచారం. ఇక పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌లో ఆర్‌ఎక్స్ 100 తప్పా మరేతర చిత్రాలు వర్కౌట్ కాకపోవడం, అది మినహా ఒక్క హిట్ లేకపోవడంతో కెరీర్ డౌన్ ఫాల్ అయింది. ఎప్పుడూ అందాల ప్రదర్శన, ఏదో ఒక సినిమా చేసేయడం, కథలు, పాత్రల్ని పట్టించుకోకుండా సినిమాల్ని చేయడంతో ఇలా కెరీర్ ముగిసే దశకు వచ్చినట్టు అనిపిస్తుంది. ఇప్పుడు పాయల్ చేతిలో ఏ క్రేజీ ప్రాజెక్ట్ లేదు. మంగళవారం వచ్చి ఉండకపోతే పాయల్ కెరీర్ ఆల్రెడీ క్లోజ్ అయ్యేదేమో అనేట్టుగా ఉంది. మంగళవారం సినిమాతో అంతో ఇంతో ట్రెండ్‌లోకి వచ్చి పాయల్. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.





# చిరంజీవి చెప్పిన మాటతో పూర్తిగా మారిపోయా

గోపీచంద్ మలినేని ప్రస్తుతం బాలీవుడ్‌లో వంద కోట్ల డైరెక్టర్ అయిపోయాడు. సన్నీ డియోల్‌తో కలిసి చేసిన జాట్ చిత్రం అక్కడ ఓ మోస్తరుగా హిట్ అయింది. వంద కోట్లు రాబట్టి మంచి విజయాన్ని అయితే దక్కించుకుంది. ఇక ఇప్పుడు మళ్లీ బాలయ్యతో ఓ సినిమాను చేయాలని గోపీచంద్ ట్రై చేస్తున్నట్టుగా ఉన్నాడు. ఈ క్రమంలో గోపీచంద్ మలినేని ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గోపీచంద్ మలినేని తాజాగా జాట్ సక్సెస్ సెలెబ్రేషన్స్‌లో సందడి చేస్తున్నాడు. బాలీవుడ్‌లో జాట్ అంటూ గోపీచంద్ మంచి డెబ్యూ ఇచ్చాడు. అసలే ఇప్పుడు మన సౌత్ మేకర్లకు అక్కడ గిరాకీ పెరిగింది. మాస్ మసాలా యాక్షన్ ఎంటర్టైనర్‌లను అక్కడి జనాలు ఎక్కువగా ఇష్టపడుతన్నారు. ఇక్కడ రొటీన్ ఫార్ములానే అయినా.. అక్కడే అలాంటి మాస్ యాక్షన్ చిత్రాలే ఎక్కువగా నడుస్తున్నాయి. ఇక జాట్ సినిమా సన్నీ డియోల్‌కు మంచి హిట్టుగా నిలిచింది. వింటేజ్ సన్నీ డియోల్‌ను చూపించాడంటూ గోపీచంద్ మీద అక్కడి హీరో ఫ్యాన్స్ ప్రశంసలు కురిపించారు.

ఇక గోపీచంద్ మలినేని మళ్లీ తన నెక్స్ట్ మూవీ మీద ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది. బాలయ్యతో మళ్లీ ఓ పవర్ ఫుల్ సినిమాని తీసేందుకు గోపీచంద్ రెడీ అవుతున్నట్టుగా సమాచారం. ఇక ఈ డైరెక్టర్ తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో చిత్రాలకు అసిస్టెంట్‌గా, అసోసియేటివ్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. అయితే అందరివాడు టైంలో చిరంజీవి చెప్పిన సలహాలు, స్టాలిన్ టైంలో తాను నేర్చుకున్న పాఠాలే ఈ స్థాయిలో నిలబెట్టాయని గోపీచంద్ చెబుతున్నాడు.

తాను చాలా ఇంట్రోవర్ట్ అని, ఎక్కువగా మాట్లాడేవాడ్ని కాదని గోపీచంద్ చెప్పుకొచ్చాడు. అది చూసి తనకు చాలా పొగరు అని, యాటిట్యూడ్ అని అనుకునేవారట. అందరివాడు టైంలో చిరంజీవితో పని చేసిన అనుభవం గురించి చెబుతూ.. షాట్ అయిన ప్రతీ సారీ తన వైపు చూసేవారట చిరంజీవి. తన ఫేస్ నవ్వుతూ పెడుతూ సీన్ బాగా వచ్చిందని, చిరాగ్గా పెడితే షాట్ బాగా రాలేదని చిరంజీవి అనుకునేవారట. అలా అందరి వాడు షూట్ చివరి రోజున చిరంజీవి తన మేకప్ రూంకి పిలిచి క్లాస్ పీకాడట. ఏదైనా అనిపిస్తే వెంటనే చెప్పేయాలి.. షాట్ బాగా వస్తే.. వచ్చిందని.. రాకపోతే రాలేదని చెప్పాలి.. నీలో టాలెంట్ ఉందని నువ్వు చాటి చెబితేనే తెలుస్తుంది.. కదా.. ఏదైనా సరే వెంటనే చెప్పేయాలి అని చిరంజీవి సలహాలు ఇచ్చాడట. ఆ తరువాత మళ్లీ వెంటనే స్టాలిన్‌కు పని చేసే అవకాశం గోపీచంద్ మలినేనికి వచ్చిందట. ఆ స్టాలిన్ టైంలో తన మైండ్ సెట్ మారిందట. స్టోరీ డిస్కషన్స్‌లోనూ ఉండేవాడట.. షాట్ బాగా లేకపోయినా.. నచ్చకపోయినా వెంటనే చెప్పేవాడ్ని.. అసలు స్టార్‌ను ఎలా హ్యాండిల్ చేయాలన్న విషయాన్ని అక్కడే నేర్చుకున్నాను అంటూ గోపీచంద్ చెప్పుకొచ్చాడు.

# 'హిట్ 3' అక్కడ ఈరోజే..



నాని హీరోగా నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ 'హిట్ 3: ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు మే 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇది హిట్ యూనివర్స్‌లో మూడవ సినిమా. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమాస్, యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఆల్రెడీ ప్రమోషనల్ మెటీరియల్ సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చింది. ఈ మూవీ ఫస్ట్ షో ఎక్కడ పడబోతోంది? ఏ టైంకి థియేటర్లలోకి వస్తుంది? ఆ వివరాలు..

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'హిట్ 3: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యాక్షన్ థ్రిల్లర్ లో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. 'హిట్' యూనివర్స్ లో భాగంగా తెరకెక్కిన మూడో చిత్రం కావడంతో ముందు నుంచే అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. దీనికి తగ్గట్టుగానే ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మరికొన్ని గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

తెలుగు రాష్ట్రాలలో కంటే ముందుగా ఓవర్ సీస్ లో 'హిట్ 3' షోలు పడబోతున్నాయి. ఈరోజే యూకేలో ప్రీమియర్ షోలు వేస్తున్నారు. భారతీయ కాలమానం ప్రకారం, అమెరికాలో రేపు (మే 1) తెల్లవారుజామున మూడు లేదా మూడున్నర గంటల సమయంలో ప్రీమియర్ షోలు ప్రదర్శించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉదయం 6 గంటలకు బెనిఫిట్ షోలు వేస్తున్నారు. అంటే మన దగ్గర మొదటి ఆట పడే సమయానికే, యూఎస్ ప్రీమియర్ రిపోర్ట్స్ వచ్చేస్తాయి. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ లో నాని సినిమా ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఆన్ లైన్ లో టికెట్స్ ఓపెన్ చేసిన వెంటనే హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.

18 సంవత్సరాల లోపు వయసున్నవాళ్ళు 'హిట్ 3' సినిమా చూడొద్దని మేకర్స్ స్వయంగా ప్రకటించారు. దానికి తగ్గట్టుగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ జారీ చేసింది. 2 గంటల 37 నిమిషాల నిడివితో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. సినిమాలో మితిమీరిన రక్తపాతం, వైలెన్స్ ఉన్నట్లు సెన్సార్ రిపోర్టుని బట్టి తెలు స్తోంది. కొన్ని అభ్యంతరకరమైన పదాలను మ్యూట్ చేయడంతో పాటుగా రక్తం ఎక్కువగా కనిపించే సన్నివేశాలను డార్క్‌గా చూపించనున్నారు. కాళ్లు, చేతులు, వేళ్లు, మెడ కట్‌చేసే సీన్స్ సినిమాలో ఉన్నాయి.

'హిట్ 1' 'హిట్ 2' సినిమాల్లో మాదిరిగానే, ఓ భయానకమైన సీరియల్ మర్డర్ కేసు చుట్టూ 'హిట్ 3' కథ తిరుగుతుంది. ఈసారి కేసు మరింత మానసిక ఒత్తిడికి గురిచేసేలా, ఫారెన్సిక్ డిటెయిల్స్ లో డీప్‌గా వెళ్ళేలా రూపొందించబడింది. మిస్టరీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్లతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. అర్జున్ సర్కార్ అనే పోలీసాఫీస్ రోల్ లో నాని సరికొత్తగా కనిపించబోతున్నారు. అతని బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్, ఇంటెన్స్ యాక్షన్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటాయని అంటున్నారు.

హీరోయిన్ శ్రీనిధి శెట్టితో నాని లవ్ ట్రాక్ బాగా వచ్చిందని ఇన్సైడ్ టాక్. అంతటి వైలెన్స్ లోనూ వీరి మధ్య వచ్చే సన్నివేశాలు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. 'హిట్ 2' హీరో అడివి శేష్ తో పాటుగా ఓ ప్రముఖ హీరో ఈ సినిమాలో స్పెషల్ అప్పీరియన్స్ ఇవ్వనున్నారని వినికిడి. టెక్నికల్‌గా 'హిట్ 3' అత్యాధునిక విఎఫ్ఎక్స్, గ్రిప్పింగ్ నేరేషన్‌తో రూపొందించబడిన చిత్రంగా చెబుతున్నారు. మిక్కి జే మేయర్ బ్యాగ్రౌండ్ స్కోర్, సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ సినిమా మూడ్ కి తగ్గట్టుగా ఉన్నాయని అంటున్నారు. 'హిట్ 3' ఫస్టాఫ్ పాత్రలను ఎస్టాబ్లిష్ చేస్తూ ఇన్వెస్టిగేషన్ యాంగిల్‌లో సాగుతుందట. సెకండాఫ్ లో కథ మరో మలుపు తిరుగుతుందని, 'స్క్విడ్ గేమ్' లాంటి థీమ్ ఉంటుందట. చివరి 30 నిమిషాలు హైలైట్ గా ఉంటుందని, క్లైమాక్స్ ఎపిసోడ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుందని, సినిమాలో యాక్షన్ సీన్స్ ఫ్రెష్‌గా ఉన్నాయని అంటున్నారు. నాని నెక్స్ట్ లెవల్ పెర్ఫార్మన్స్ ఇచ్చారని తెలుస్తోంది.

# కొండన్న మళ్లీ జుర్రేశాడు భయ్యో!





విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమాని మే 30న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా ఫస్ట్ సాంగ్ ప్రోమోని రిలీజ్ చేయడం ద్వారా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. ఈ రొమాంటిక్ మెలోడీలో విజయ్, భాగ్యశ్రీల మధ్య లిప్ లాక్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లలో ఈ సినిమా ఒకటిగా నిలిచింది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయి న్ గా నటిస్తోంది. సమ్మర్ స్పెషల్ గా మే 30, 2025న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో భాగంగా లేటెస్ట్ గా ఫస్ట్ సింగిల్ ప్రోమోని రిలీజ్ చేసారు.

'కింగ్డమ్' సినిమా నుంచి 'హృదయం లోపల' అనే పాటను చిత్ర బృందం విడుదల చేయనుంది. అంతకంటే ముందుగా తాజాగా సాంగ్ ప్రోమోని సోషల్ మీడియాలో పంచుకున్నారు. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సేలపై ఈ రొమాంటిక్ మెలోడీని షూట్ చేసారు. బీచ్ ఒడ్డున ఇద్దరూ కూర్చొని ఉండగా.. విజయ్ కి భాగ్యశ్రీ ముద్దు పెడుతుంది. 'ఆ వైట్ షర్ట్ తెలిసినట్లు అనిపిస్తే' అని చెప్పగా.. 'అయితే ఆపొద్దేమో' అంటూ మన వీడీ ఘాడమైన లిప్ లాక్ తో రెచ్చిపోయారు. ఈ ప్రోమో ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. రౌడీ సినిమా అంటే ఆమాత్రం ముద్దులు ఉండాలిలే అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'హృదయం లోపల' పాటకి అనిరుధ్ రవిచందర్ బ్యూటిఫుల్ మెలోడియస్ ట్యూన్ ని కంపోజ్ చేసారు. ఫుల్ సాంగ్ రిలీజైన తర్వాత ఇన్స్టెంట్ చార్ట్ బస్టర్ గా మారే అవకాశం ఉంది. సముద్ర తీరాన విజువల్స్ కూడా ఆకర్షణీయంగా ఉన్నాయి. మే 2న ఫుల్ సాంగ్ ని విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ లో 'కింగ్ డమ్' సినిమాని నిర్మిస్తున్నారు.



# అజిత్‌కు ప్రమాదం

అజిత్ కుమార్ పద్మ అవార్డుని తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారాన్ని అందుకున్నాడు. ఇక ఢిల్లీ నుంచి చెన్నైకి పయనం అవుతున్న టైంలో కాలికి గాయం అయినట్టుగా సమాచారం. ఎయిర్ పోర్టులో అజిత్ అలా కనిపించడంతో అభిమానులు కాస్త ఆందోళన చెందారు. ఎయిర్ పోర్టులో జరిగిన తొక్కిసలాటలో భాగంగా ఈ గాయం జరిగిందని సమాచారం అందుతోంది. తమిళ హీరో అజిత్‌కు ప్రమాదం జరిగింది. ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకొని తిరిగి చెన్నైకు వచ్చిన సమయంలో ఈ ఘటన జరిగింది. అజిత్ కోసం పెద్ద ఎత్తున అభిమానులు ఎయిర్ పోర్టుకి వచ్చారు. అక్కడ జరిగిన తోపులాటలో భాగంగా అజిత్ కాలికి గాయం అయినట్టుగా సమాచారం. తోపులాటలో అజిత్ కాలికి స్వల్ప గాయమైందని అంటున్నారు. వెంటనే అజిత్‌ను ప్రముఖ హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్టు సమాచారం.

అందుకే అంత పెద్ద మొత్తంలో అభిమానులు ఒక్కసారిగా వచ్చారు. దీంతో పరిస్థితి అదుపు తప్పినట్టుగా తెలుస్తోంది. ఇక అజిత్ కుమార్ ఢిల్లీలో తన ఫ్యామిలీతో కనిపించాడు. అజిత్ సాధారణంగా అయితే లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తాడు.. ఎక్కడా బయట ఎక్కువగా ఎక్స్ పోజ్ అవ్వడు.. ఎక్కువగా బయటకు రాడు.. సినిమా ప్రమోషన్స్‌కి అయితే అస్సలు రానే రాడన్న సంగతి తెలిసిందే.

అలా చాలా ఏళ్లకు అజిత్ బయటకు వచ్చాడు. మీడియా కంటికి కూడా చిక్కాడు. ఇక మీడియాతో అజిత్ మాట్లాడిన మాటలు కూడా బాగానే వైరల్ అయ్యాయి. భార్య షాలిని, ఫ్యాన్స్ పెట్టే ట్యాగ్స్ గురించి కూడా మాట్లాడాడు. తన భార్య షాలినీ తన కోసం ఎన్నో త్యాగాలు చేసిందని పొగిడాడు. తాను సాధించిన ఈ సక్సెస్ అన్నింట్లో షాలినికే ఎక్కువ క్రెడిట్స్ ఇస్తానని అజిత్ అన్నాడు. ఇక అభిమానులు, మీడియా పెట్టే ట్యాగుల మీద స్పందించాడు అజిత్. పేరు ముందు పెట్టే ట్యాగులు తనకు నచ్చవని అన్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,